సందడి చేసిన విద్యార్థులు



మేడిపల్లి: బోడుప్పల్ రవీంద్ర భారతి పాఠశాలలో స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది ప్రియాంక చరణ్ దాస్ హాజరై విద్యార్థులకు పట్టాలను అందజేశారు. విద్యాసంస్థల డీన్ ప్రమీల ,ప్రధానోపాధ్యాయురాలు విజయభాను తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌నగర్‌లో బీజేపీ నాయకుల ప్రచారం



గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని బీజేపీ నాయకులు బుధవారం ఉత్తమ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జీ భానుప్రకాష్, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, ధనరాజ్, వెంకటకిషోర్, గణేష్, చందు, అనిల్‌గుప్తా, మనోజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అల్వాల్: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ ఏఎంవోహెచ్ మంజుల అన్నారు. అల్వాల్‌లోని జీవీపీ పాయింట్ల వద్ద పారిశుద్ధ్య కార్మికులు, ఎస్‌ఎఫ్‌ఏలు, జవాన్‌లు ముగ్గులు వేసి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్తీ సమావేశాలు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని, ఆటోలో మాత్రమే చెత్త వేయాలని కాలనీవాసులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ప్రభాకర్, జవాన్ చిత్తారి రాజు, ఎస్‌ఎఫ్‌ఏ వెంకటేష్, స్వామి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు



బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని బోడుప్పల్ కమిషనర్ రామలింగం అన్నారు. వేసవి కాలం దృష్ట్యా డీఈఈ శారదతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పరిశీలనలో భాగంగా వాటర్ లీకేజీలను, తక్షణమే చేయావల్సిన మరమ్మతులు గుర్తించి వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా బోర్ మోటర్ల ద్వారా జరిగే నీటి సరఫరా పని తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య



నాగరాణి (ఫైల్)

అల్వాల్: ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. జవహర్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ కుమార్తె నాగరాణి (29) నేరేడ్‌మెట్‌కు చెందిన వెంకటాచారితో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నెల 2న నాగరాణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి



మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసిన దళిత జన సమితి నేతలు

మల్లాపూర్: వైద్యం కోసం మని పేద ప్రజలు ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్లితే ఫీజుల పేరిట అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజ నర్సింహాను దళిత జన సమితి నేతలు కోరారు. బుధవారం దళిత జనసమితి వ్యవస్థపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనుమతులు లేకుండా ఎన్నో కార్పొరేట్ ఆస్ప త్రులు పుట్టుకొస్తున్నామని వాటిని నియంత్రిచాలని వినతి పత్రంలో కొరారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు



ఉప్పల్: ప్రధాన రహదారులపై ఇసుక దందా చేస్తూ ప్రయాణికులకు, జీహెచ్‌ఎంసి కార్మికులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి హెచ్చరించారు. రాత్రి వేళల్లో రోడ్డుపైనే ఇసుకను తరలించడం, రోడ్డంతా ఇసుకను చల్లడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వీటితో పాటు రాత్రి పని చేసే జీహెచ్‌ఎంసి కార్మికులు కూడా అనేక ఇబ్బదులు పడుతున్నారన్నారు. దీంతో రోడ్డుపై ఇసుక దందాను నిలిపి వేయాలని కోరుతూ స్థానిక జీహెచ్‌ఎంసి సిబ్బందితో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ బ్యానర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై ఇసుకను వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు, డీఈ చందన, సానిటరీ సూపరివైజర్స్ సుదర్శన్ రావు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



సాయిబాబానగర్‌లో రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

కాప్రా: సాయిబాబాగనర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. డివిజన్ పర్యటనలో భాగంగా కాలనీలో వేస్తున్న రోడ్ల పనులు పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దాదాపు 10 నెలల క్రితం మంజూరైన రూ. 55 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా తాను ముందుకెళ్తున్నానని, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, హారీఫ్, అలీ, సోమనాథ్, ప్రదీప్, సిడిక్, మూర్తిజ, మాన్సింగ్, మధు తదితరులు పాల్గొన్నారు.

20 సెల్‌ఫోన్ల రికవరీ



బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న పోలీసులు

కుషాయిగూడ: అందుబాటులోకి వచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీతో చోరీ అయిన 20 సెల్‌ఫోన్లను కుషాయిగూడ పోలీసులు రికవరీ చేశారు. బుధవారం బాధితులను స్టేషన్‌కు పిలిపించి వారికి సెల్‌ఫోన్లను అందజేశారు. కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ మహేష్, డిఐ రాజునాయక్, ఎస్‌ఐలు ఉపేందర్ యాదవ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నిజాయితీ



ఉప్పల్: ఉప్పల్ పోలీసులు మరో సారి తమ నిజాయితిని చాటుకున్నారు. ఉప్పల్ విటి కమాన్ రోడ్డులో ఓ వ్యక్తి పోగొట్టుకున్న నగదు బ్యాగ్‌ను బాదితునికి అప్పజెప్పి శహబాష్ అనిపించుకున్నారు. పద్మావతి కాలనీల్లో నివాసముంటున్న విశ్రాంత ఉద్యోగి మంగళవారం సాయంత్రం బ్యాంకులో రూ. లక్ష డ్రా చేసుకుని బ్యాగ్‌లో పెట్టుకున్నాడు. మార్గ మధ్యలో ఓ కుక్కర్‌ను ఖరీదు చేశాడు. తిరిగి ఉప్పల్ వీటి కమన్ వద్ద ఏటిఎం వద్దకు చేరుకుని నగదులో నుంచి రూ. 50 వేలు తన జేబులో పెట్టుకున్నాడు. మిగిలిన రూ. 48 వేలను కుక్కర్ ఉన్న బ్యాగ్‌లో ఉంచి అక్కడే ఉంచి మరిచి పోయి వెళ్లిపోయాడు. అక్కడ బ్యాగ్ ఉన్న విషయాన్ని పోలీస్ పెట్రోలింగ్ హెడ్ కాని స్టేబుల్ విజయ్ కుమార్ గమనించి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అందజేసారు. పాస్ బుక్ అదారంగా బాదితుడిని గుర్తించి మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, సెక్టార్ ఎస్ఐ బుగ్గన్న సమక్షంలో బాదితునికి నగదు బ్యాగ్‌ను అందజేశారు.

లక్ష్మీనర్సింహ కాలనీలో చైన్ స్నాచింగ్

కుషాయిగూడ: నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోంచి గుర్తు తెలియని దుండగుడు గొలుసు లాక్కెళ్లిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. కుషాయిగూడ, లక్ష్మీనర్సింహ కాలనీకి చెందిన అషప రూప(19) టైలరింగ్ చేస్తుంది, భర్త పార్వతీశం ప్రైవేటు ఉద్యోగి. బుధవారం దారం ఉండలు తీసుకువచ్చేందుకు వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. సమీపంలోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ



ఉప్పల్ : చిలుకానగర్ డివిజన్ కళ్యాణపురి శ్రీ సీతారామ కాలనీ శ్రీ కోదండ రామస్వామి,సీతా, లక్ష్మణ,హనుమంత్ విశ్వక్షేణుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాలని అధ్యక్షుడు పల్లె రాజ్‌కుమార్ గౌడ్, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగరావు,గడ్డం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



గౌతంనగర్: బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడుతాయని వెస్ట్ మల్కాజిగిరి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ నగేష్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ హనుమాన్‌పేట్ ప్రధాన రహదారిపై శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు తొలి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, ఏవీ స్వామి, ఎస్.కుమార్, బైరు అనిల్, వాసు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థికి సత్కారం



మల్లాపూర్: మల్లాపూర్ మోడ్రన్ స్కూల్‌లో 2016–17 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి పవన్ సాయి ఆర్మీలో ఉద్యోగం సాధించినందుకు బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కారించారు. అనంతరం ఇటివల ఢిల్లీలో ఖేలో ఇండియా సీనియర్ విభాగంలో ఖోఖో పోటీలో మోడ్రన్ స్కూల్ నుంచి 9వ తరగతికి చెందిన సుప్రియ పాల్గొన్నారు. సుప్రియను కుడా ఘనంగా సత్కారించారు. పాఠశాల చైర్మన్ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు



కమిషనర్‌ను కలిసిన సంఘం ప్రతినిధులు

బోడుప్పల్: అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా బుధవారం బోడుప్పల్ కమిషనర్ రామలింగంను ఆ కమిటీ ప్రతినిధులు కలిశారు. తమ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు కోసం నిధులు కేటాయించాలని వారు కోరారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్, 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా, కోశాధికారి చిన్నింగల్ల వినయ్, సలహాదారులు రాపోలు రామస్వామి, మీసాల యాదగిరి, చీరాల జంగయ్య తదితరులున్నారు.

మాది స్లోగన్ల సర్కార్ కాదు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు దృశ్యం

రామంతాపూర్ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో బుధవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డితో కలిసి మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్లోగన్ల సర్కార్ కాదని సొల్యూషన్ సర్కార్ అని అన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు కేవలం నినాదాలు పార్టీలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు కంది ఆగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మురళిగౌడ్, గిరిబాబు, శ్రవణ్‌రెడ్డి, అరుణ్, రఘుపతిరెడ్డి, గణేష్ నాయక్, రామకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సుధాకర్, ఉపేందర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



మల్లాపూర్: నిజాం నిరంకుశత్వానికి,దేశ్‌ముఖ్ పరిపాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడయ్యాడని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రబాకర్ అన్నారు. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య మనవడు దొడ్డి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హజరై పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. బీజేపీ నేతలు శ్రీకాంత్‌రెడ్డి, ముత్యంరెడ్డి, వెంకటేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 97వ జయంతి మల్కాజిగిరి చౌరస్తాలో కురుమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రాంచందర్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకుడు చంద్రశేఖర్, రాంమోహన్, మురళీకృష్ణ,మల్లేష్,కుమార్‌స్వామి,పరంధాములు తదితరలు పాల్గొన్నారు.

